విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల　సోమవారం 2 సెప్టెంబర్ 2024　పేజీలు : 4 వేల : 2.00


## తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న వర్షాలు ...




**మన వార్త** తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. వాయుగుండం తీరం దాటడంతో క్రమంగా బలహీనపడుతుంది. అయితే అది విశాఖపట్నానికి దగ్గరలోని ఖళింగపట్నంలో తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.దానికి భిన్నంగా ఆ వాయుగుండం అనకాపల్లిలోని సర్వసిద్ధి రాయవరం దగ్గర తీరం దాటింది. దాని ప్రభావం ఇప్పుడు ఏపీపై కనిపిస్తుంది. ప్రస్తుతం ఏపీలో గుంటూరు నుంచి ఉత్తరాంధ్ర వరకు అక్కడక్కడా వర్షాలు పడుతున్నాయి. నేడు ఏపీకి భారీ వర్ష ప్రభావం కాస్త తగ్గినట్లు . ఇప్పుడే వాయుగుండం తీరం దాటడంతో క్రమంగా ఉత్తరాంధ్ర నుంచి ఛత్తీస్ ఘడ్, ఉత్తర తెలంగాణ వైపు వెళ్తుంది. అప్పటికే వాయుగుండం బలహీనపడుతుంది. అందుల్ల నేడు కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు రాత్రి 8 వరకు కురిసే అవకాశం ఉంటుంది. మధ్యాహ్నం 2తర్వాత విశాకలో భారీ వర్షం పడే అవకాశం ఉంటుంది. రాయలసీమలో మాత్రం వర్షాలు పడే అవకాశం లేదు. రోజంతా మేఘాలు కమ్ముకుని ఉంటాయి.ఇక ఇటు తెలంగాణ భారీ వర్షం కురుస్తోంది. ముఖ్యంగా మధ్య తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షం కురుస్తోంది. తెలంగాణలో పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది. రోజంతా వర్షం కురుస్తుంది. రాత్రి 8 తర్వాత తూర్పు తెలంగాణలో వర్షం తగ్గుతుంది. రాత్రి 10గంటల తర్వాత హైదరాబాద్ లో కూడా వర్షం తగ్గుతుంది. ఆ తర్వాత సోమవారం తెలుగు రాష్ట్రాల్లో దాదాపు వర్షం ఎక్కడా ఉండదు. అయితే వాతావరణం ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పలేము.


## భారీ వర్షాలకు రైల్వే ట్రాక్ ధ్వంసం...



**మన వార్త** తెలంగాణలో ఎడతెరిపి లేకుండా వాన పడుతోంది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. రాష్ట్రంలో పలు ప్రాంతాలు చెరువుల్లాగా మారాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలో రైల్వే ట్రాక్ ధ్వంసమైంది. మహబూబాబాద్ సమీపంలోని అమోధ్య గ్రామంలో చెరువు కట్ట తెగింది. దీంతో విజయవాడ – కాజీపేట మార్గంలో ట్రాక్ ను ఆనుకొని వరద నీరు ప్రవహించడంతో ఒక్కసారిగా ట్రాక్ కింద రాళ్లు పూర్తిగా కొట్టుకుపోయాయి.అప్రమత్తమైన అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఇంటికన్నె– కేసముద్రం మార్గంలో రైల్వే ట్రాక్ ధ్వంసమైంది. ఎగువ, దిగువ రైలు మార్గాల్లో కంకర రాళ్లు పూర్తిగా కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంభాలు సైతం పక్కకు ఒరిగాయి. దీంతో విజయవాడ – కాజీపేట లైన్ లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలా ఉంటే మహబూబాబాద్ శివారులోనూ రైలు పట్టాలపై భారీగా వరదనీరు ప్రవహిస్తోంది.ఈ నేపథ్యంలో సమీప రైల్వే స్టేషన్లలో పలు రైళ్లను నిలిపివేశారు. కాగా, మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో మచిలీపట్నం, సింహపురి ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. అలాగే పలు రైళ్లను దారి మళ్లించారు. అదే విధంగా మంగనూరు ఎక్స్ ప్రెస్ ను కాజీపేటలో నిలిపివేశారు. ఇక, ఎంటీఎం నుంచి వయా సికింద్రాబాద్, బీదర్ వెళ్లాల్సిన రైలును మహబూబాబాద్‌లో ఆగిపోయింది.అలాగే తాళ్లపూసలపల్లి వద్ద రైల్వే ట్రాక్ కు వరద తాకింది. దీంతో పందిళ్లపల్లి వద్ద మహబూబ్ నగర్ – విశాఖ ఎక్స్ ప్రెస్ సుమారు 4 గంటల వరకు నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## జానపద కళారూపాలకు పునర్వైభవం తీసుకువస్తాం...




**మన వార్త**రాష్ట్రంలో అంతరించిపోతున్న జానపద కళారూపాలకు పునర్వైభవం తీసుకువస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.కళా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని.. కవులు, కళాకారులు, రచయితలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. భాషా సంస్కృతిక శాఖ, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం రవీంద్ర భారతిలో నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవాలకు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీలు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు రాక ముందు జానపద కళాకారులకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని, కష్టానికి తగ్గ ఫలితం పొందేవారన్నారు. అరచేతిలో ప్రపంచాన్ని చూసే రోజులొచ్చాక కళాకారుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారుల వద్ద ఉన్నా.. ప్రతిభను మాటల్లో చెప్పుకోవడానికి తప్ప ప్రదర్శిస్తే చూసేవారు కరువయ్యారన్నారు. ప్రాచీన వారసత్వాన్ని భావితరాలకు అందించే కళలు, కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ డాక్టర్ అలేఖ్య పుంజల, పద్మశ్రీ పురస్కార గ్రహీతలు కెతావత్ సోమలాల్, గడ్డం సమమయ్య, జానపద కళాకారుల సంఘం గౌరవాధ్యక్షుడు కేవీ రమణాచారి, పారిశ్రామికవేత్త సారిపల్లి కొండలరావు, యువ కళావాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మీనారాయణ, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రష్యా ఉక్రెయిన్‌ల మధ్య డ్రోన్ల యుద్ధం...



**మన వార్త** రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య డ్రోన్ల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే మాస్కో సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా దూసుకొచ్చిన 158 ఉక్రెయిన్ డ్రోన్లను సమర్థవంతంగా కూల్చేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.మాస్కో సహా మరో తొమ్మిది ప్రాంతాలపై అర్ధరాత్రి వేళ ఈ దాడులు జరిగినట్లు తెలిపింది. ఇందులో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని వివరించింది. యుద్ధం మొదలైన తర్వాత ఉక్రెయిన్ జరిపిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఇది ఒకటని అధికారులు వెల్లడించారు. ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఉన్న కుర్స్క్, బ్రయాన్స్క్, వొరోనెజ్, బెల్గోరోడ్ ప్రాంతాల్లో 122 డ్రోన్లు కూల్చినట్లు రష్యా అధికారులు తెలిపారు. బ్రయాన్స్క్ ప్రాంతం భూభాగంపై భారీ యూఏవీ డ్రోన్‌ను మా దళాలు తప్పి కొట్టాయని ప్రాంతీయ గవర్నర్ అలెగ్జాండర్ బోగోమాజ్ వెల్లడించారు. ఇక, మూడు డ్రోన్లు కషీరా బొగ్గు ఆధారిత పవర్ స్టేషన్‌ను ఢీకొట్టేందుకు ప్రయత్నించాయని స్థానిక అధికారి తెలిపారు. అయితే ఎటువంటి నష్టం జరగలేదన్నారు.ఈ దాడుల కారణంగా నగర సరిహద్దులోని బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ దెబ్బతిన్నట్లు తెలిపారు. రష్యా వార్తా సంస్థలు సైతం ఈ విషయాన్ని ధృవీకరించాయి. బెల్గ్‌రోడ్‌లోని మూడు నివాస భవనాల్లోని అద్దాలు దెబ్బతినగా, ఒక ప్రైవేటు నివాస యుటిలిటీ భవనం పూర్తిగా ధ్వంసమైందని స్థానిక గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ తెలిపారు.

## పెద్దపల్లిలో డిప్యూటీ సీఎం కు ఘన స్వాగతం...




**మన వార్త** పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు శనివారం సుల్తానాబాద్, పెద్దపల్లి పట్టణాలలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ లను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రులకు టీ పార్టీ ఇచ్చారు. తమను అధికారులు నిబంధనల పేరిట వేధిస్తున్నారని జిల్లాలోని పిఎంపి, ఆర్ఎంపిలు మంత్రులను కోరారు. దీంతో ఈ విషయమై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ తో ఫోన్‌లో చర్చించారు. సమస్య పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 1 (మన వార్త ప్రతినిధి)** నిన్నటినుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగారాబోయే నాలుగు రోజులు రెడ్ అలెర్ట్ ఉన్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దుని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ( చిన్ని) విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 1 ( మన వార్త ప్రతినిధి )** కొత్తగూడెం:స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు ప్రభుత్వ అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఇబ్బందులూ వాటిల్ల కుండా చూసుకోవాలిఅని ఇరిగేషన్,వైద్య,మున్సిపల్,పంచాయితి, ఫైర్,పోలీస్, సిబ్బంది అందుబాటులో ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ సమస్య ఏర్పడిన వెంటనే స్పందించాలని అవసరం అయితే నే ప్రజలు బయటకు రావాలని అవసరం అయిన చోట యువకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలని వారు కోరారు.

## వరదకి మునిగిన ప్రాంతాన్ని సందర్శించిన సీపీఐ బృందం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 1 (మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఉల్వనూర్ గ్రామంలోకి అర్ధరాత్రి రాళ్లవాగు ఉప్పొంగటంతో గ్రామంలోని సుమారు 50 ఇళ్లలోకి వరద నీరు చేరడంతో తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలను సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సీపీఐ నాయకులతో ఆదివారం రోజు పరామర్శించారు ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లుతూ వరద ఉధృతి ఇంతలా రావడం దురదృష్టం అన్నారు ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు సీపీఐ కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విశ్వనాథం మండల కార్యదర్శి విశంషెట్టి పూర్ణ.సాయిబాబు. ధార శ్రీను. స్థానిక నాయకులు శ్రీను.నగేష్ తదితరులు పాల్గొన్నారు

## నిండు కుండల తలపిస్తున్న సైదాపూర్ మండలంలోని చెరువులు..



**సైదాపూర్ సెప్టెంబర్ 1(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో చెరువులు కళకళలాడుతున్నాయి. వర్షాకాలం మొదలైనప్పటి నుంచి మండలంలో 132.6 మి.మీ వర్షం ఈ రెండు రోజుల్లో కురిసిందని అధికారులు చెబుతున్నారు. మండలంలో ఉన్న బస్టాండ్ ప్రాంతం, వీధులు, సందులు అన్నీ జలమయమయ్యాయి, సైదాపూర్ మండలంలో ఉన్న బొమ్మకల్ , వెన్నంపల్లి , సైదాపూర్ , వెన్కపల్లి, దుద్దనపల్లి, ఆకునూర్ , రాయికల్ , చెరువులు నిండుకుండల తలపిస్తున్నాయి. ఆదివారం కురిసిన వర్షాలకు సైదాపూర్ హుజురాబాద్ వెళ్లే మార్గంలో రోడ్డాం నిండి రోడ్ల పైకి వస్తున్నాయి. వర్షాలకి ప్రజలు ఇండ్లకే పరిమితమై పోయారు. సైదాపూర్ మండలంలో ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. మండలంలో పురాతనమైన ఇండ్లలో నివసిస్తున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించారు. పాతబడ్డ ఇల్లలో ఎవరు ఉండవద్దని అధికారులు సూచించారు.

# ఎడతెరిపిలేని వర్షం...



**-పొంగి పొర్లుతున్న వాగులు..**

**-చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి..**

**శంకరపట్నం,సెప్టెంబర్ 01(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల వ్యాప్తంగా శనివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పలు గ్రామాల చెరువులు,కుంటలు నిండి వాగులు,కాలువలు పొంగి పొర్లుతున్నాయి.పలు గ్రామాలలో ఇండ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.చెరువు కుంటలలోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరడంతో పంటపొలాలు నీట మునిగాయి.అర్కండ్ల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.కేశవపట్నం బస్టాండ్ సమీపంలోని కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి పూర్తిగా జలమయమై చెరువును తలపించింది.నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే రహదారిపై నీరు నిల్వడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.వర్షం దాటికి మొలంగూర్ గ్రామంలో ఓ వృద్ధురాలి ఇళ్లు కూలిపోయింది.ఆర్థికంగా ఆదుకోవాలని ఆ వృద్ధురాలు ప్రభుత్వాన్ని వేడుకుంటోంది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డా.. కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా మౌటం కుమారస్వామి



**కమలాపూర్ సెప్టెంబర్ 1(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** హనుమకొండ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా కమలాపూర్ గ్రామానికి చెందినడా మౌటం కుమారస్వామి ముదిరాజ్ ఎంపికయ్యారు ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. రావుల జగదీశ్వర్ ప్రసాద్ నియామక ఉత్తర్వులు అందచేశారు ఈ సందర్భంగా డా.జగదీశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి సమస్యల పై పోరాడాలని జాతి సంక్షేమానికి కృషి చేయాలనీ ఆదేశించారు కమలాపూర్ గ్రామానికి చెందిన మౌటం కుమారస్వామి గతంలో కమలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా కమలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులుగా గౌరవ అధ్యక్షులుగా కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గా జిల్లా ఉపాధ్యక్షులుగా అధ్యక్షులుగా పని చేశారు కమలాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇంచార్జ్ గా పని చేశారు కాకతీయ యూనివర్సిటీ లో పీహెచ్డీ పూర్తి చేసి మత్స్యకారుల సమస్యల పై చేపల ఉత్పత్తి పై అనేక పరిశోదనా వ్యాసాలు జాతీయ అంతర్జాతీయ పత్రికలలో ప్రచురితం చేశారు ఈ సందర్భంగా డా.మౌటం కుమారస్వామి మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా రావుల జగదీశ్వర్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు ఇక పై ముదిరాజ్ జాతి శ్రేయస్సుకు పాటుపడుతానని బీసీ డి నుండి బీసీ ఏ కు మార్చే ఉద్యమం లో పాల్గొంటానని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా వృద్దులు మహిళలు అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబరు 1 (మన వార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత రెండు రోజుల నుండి ఎడతెరప లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ గారు. ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. వర్షాలకు వాగులు వంకలు చెరువులు నిండి పలు గ్రామాలకు చెరువుల నుండి వాగుల ద్వారా భారీగా నీరు వచ్చే ప్రమాదం ఉన్నదని, చెరువులు కల్వర్టు (బ్రిడ్జి)ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలు మరియు పురాతనమైన శిధిలమైన భవనాలలో నివసించే వారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు పట్ల రైతులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి స్థానిక పోలీస్, రెవెన్యూ ,విద్యుత్ అధికారులకు, మండల పాలన అధికారులకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు,గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచార ఇవ్వాలని ప్రజలను లావుడ్యా సత్యనారాయణ నాయక్ విజ్ఞప్తి చేశారు

## రాష్ట్రంలోనే గజ్వేల్ మార్కెట్ యార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుదాం



**-వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం**

**-సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగునంగా పనిచేద్దాం**

**-మార్కెట్ కమిటీ డైరెక్టర్లను ప్రకటించి సత్కరించిన డిసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి**

**గజ్వేల్ సెప్టెంబర్ 1(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్ది, సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశయాల కనుగుణంగా పనిచేద్దామని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా సర్దార్ ఖాన్ తోపాటు డైరెక్టర్లను ప్రభుత్వం ప్రకటించగా, ఆదివారం వారిని ఘనంగా సత్కరించి మాట్లాడారు. గజ్వేల్ వ్యవసాయ ఆదారిత ప్రాంత%శీ% కాగా, ఇక్కడ పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత పాలక మండలిపై ఉందని స్పష్టం చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుపడుతుందనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ రెండు లక్షల పంట రుణమాఫీ చేయగా, వివిధ కారణాలతో రుణమాఫీ వర్తించని రైతులకు సైతం న్యాయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో రైతుల పాత్ర ఎంతో ఉంటుందని, దానిని దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా వారు మరింత బాగుండాలని ఆకాంక్షించారు. ఆలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ఇందుకోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం దక్కుతుందని, గజ్వేల్ అభివృద్ధిలో భాగస్వాములు అవుదామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా నేత సమీర్, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, నంగునూరి సత్యనారాయణ గుప్త, ఏఎంసీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, డాక్టర్ వహీద్, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, రామా గౌడ్, వెంకట స్వామి, నర్సి%శీ%హరెడ్డి, నేతలు జహీర్, గాడిపల్లి శ్రీనివాస్, బలరాం, శివారెడ్డి, ఆజ్గర్, వెంకట్ గౌడ్, రాజేశం, రమేష్ గుప్త, అయిత సత్యం గుప్త, నవీన్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన ప్రభుత్వ విప్



**వేములవాడ సెప్టెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

గత రెండు రోజులగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు లోనికి ఎగువ నుండి భారీగా వరదనీరు చేరడంతో మత్తడి దూకి మూలవాగు ఉధృతంగా ప్రవహించడంతో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తో కలసి వరద ఉధృతిని పర్యవేక్షించారు.అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంటు స్థంభాలను, వైర్లను, విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు.చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్ళద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్ళాలన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం నిన్నటి రోజు నుంచే ఆయా జిల్లాల కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.వరద ఉధృతి కారణంగా నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తెలిపారు..

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన శేషాద్రిని రెడ్డి



**వేములవాడ సెప్టెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంతో పాటు సమీపంలోని లోతట్టు ప్రాంతాలను, లో-లెవల్ కల్వర్టులను పరిశీలించిన వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, పట్టణ సీఐ వీర ప్రసాద్ లతో కలసి పట్టణంలోని బుడగ జంగాల కాలనీ, సవురాల కాలనీ, గంజివాగు, మల్లారం రోడ్డులోని లో-లెవల్ కల్వర్ట్ తదితర లోతట్టు ప్రాంతాలను పరిశీలించి స్థానికులకు పలు సూచనలు చేసిన ఏ.ఎస్పీ మూడు రోజులపాటు వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు, ముఖ్యంగా బుడగ జంగాల కాలనీవాసులు చాలా అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం పెరిగితే స్థానికులను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపిన ఏ.ఎస్పీ స్థానికులు ఎవరు ఆందోళన చెందవద్దని, ఇక్కడి పరిస్థితులపై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు, ఇతర ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సామాచారం అందిస్తున్నామని, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దంటూ భరోసా. భారీ వర్షాల నేపథ్యంలో అనవసరంగా ప్రజలేవరు బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 939868240 కి లేదా డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచన

## అధికారులందరూ స్థానికంగా అందుబాటులో ఉండాలి




**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 1, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం (నేడు) ప్రజావాణి రద్దు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. భారీ వర్షాలు కురుస్తున్నాయని జాలర్లు చేపల వేటకు వెళ్లవద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న రోడ్లు, వంతెనలపై నుంచి వాహనదారులు వెళ్లకూడదని సూచించారు. ఆయా శాఖల అధికారులు అందరూ స్థానికంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## గ్రామ ప్రజలకు అండ గాదె ప్రభాకర్ పటేల్..



**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):**
గ్రామ ప్రజలకు గంద్రపల్లె సేవ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్ చేయుతనందిస్తు అండగా నిలుస్తున్నారు. జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ తన స్వగ్రామంలో కటకం మల్లయ్య ఇటీవల అకాల మరణం చెందిందగా, 25 కిలోల బియ్యం, 2000 రూపాయలు నగదు మృతుని కుటుంబానికి సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామంలో జరిగే ప్రతీ కార్యక్రమంలో తన వంతు సేవలందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ ని అభినందిస్తూన్నారు.

## నరసింగాపూర్ వద్ద తెగిన బ్రిడ్జి..



**-రాకపోకలకు తీవ్ర అంతరాయం..**
**వీణవంక, సెప్టెంబర్ 01, (మన వార్త ప్రతినిధి) :**
బంగాళఖాతములో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన వీణవంక మండలము మామిడాల వద్ద కల్వర్టుపై నూతనంగా బ్రిడ్జి నిర్మిస్తుండటంతో వరద ప్రవాహంతో తాత్కలిక రోడ్డు కొట్టుకపోవడంతో కరీంనగర్ నుండి జమ్మికుంట వెళ్లే బస్సులను వయా వూటూరు మీదుగా మల్లించగా, నర్సింగాపూర్ వద్ద బ్రిడ్జి నిర్మిస్తున్నందున తాత్కాలిక రోడ్డు వరద ప్రవాహంతో తెగిపోయింది. సమాచారము అందుకున్న ఎంపిడిఓ ఎం శ్రీధర్, ఎంపీఓ సురేందర్ లు సందర్శించారు. జమ్మికుంట వరకు రవాణా సౌకర్యం అంతరాయం కలగడంతో కరీంనగర్ నుండి వీణవంక వరకే బస్సులు నడుస్తున్నాయి. ఇదిలా ఉండగా కనపర్తి నుండి వీణవంక మండల కేంద్రానికి రావాల్సిన రోడ్డు గతములో తెగిన గండి పూడ్చిన తిరిగి ఈ భారీ వర్షం కారణంగా తెగి పోవడంతో మండల కేంద్రానికి రవాణా సౌకర్యం నిలిచిపోయింది.

## మర్లపాడు గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో
## వర్షాలకు నీట మునిగిన ఇండ్లు..



**సత్తుపల్లి, సెప్టెంబర్1(మనవార్త ప్రతినిధి )**
ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామ అంబేద్కర్ కాలనీలో ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పేదల ఇండ్లు నీట మునిగాయి. కానీ అధికారులు స్పందించిన పాపాన పోలేదని స్థానిక ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు .జోరు వానలో సైతం మాజీ ఎంపీటీసీ మందపాటి రాఘవరెడ్డి స్పందించి నీట మునిగిన ఇండ్లను పరిశీలించి,ఎల్లారెడ్డి జేసిబి సహాయంతో నీటిని మళ్లింపజేసారు. దీంతో మానవత్వాన్ని రాఘవరెడ్డి చాటుకున్నారని కాలనీ వాసులు అభినందనలు తెలిపారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**
**వీణవంక, సెప్టెంబర్ 01, (మన వార్త ప్రతినిధి) :**
విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందేనని, హుజురాబాద్ నియోజకవర్గంలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాదులోని తన నివాసం నుంచి ఫోన్ సంభాషణలో ఆర్డీవోకి సమాచారం అందించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే రాష్ట్రం అంతా అతలాకుతలం అవుతుందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎలాంటి విపత్తునైనా ఎదుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. జమ్మికుంటలోని హౌసింగ్ బోర్డ్ కాలనీతో పాటు హుజురాబాద్ లోని 17వ, 23వ వార్డు ఇప్పటికే జలమయ్యాయని, వీణవంక మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఇండ్లు నీట మునిగయ్యాయాని వెంటనే ఈ ప్రాంతాలకు సహాయక చర్యలు అందించాలన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆస్తి నష్టంతో పాటు ప్రాణం నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్పా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లే రైతులు సైతం చాలా జాగ్రత్తగా ఉండాలని, మోటర్లు ఆన్ చేసే అప్పుడు తడిచేతులతో తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఖమ్మం జిల్లాలో మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ



**భద్రాది కొత్తడం జిల్లా సెప్టెంబర్ 1 (మన వార్త ప్రతినిధి)**
ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విలేకర్లతో ఇష్టా,గోష్టిలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు. జోగారావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు అసెంబ్లీ స్థానాలలో ఒక్క సీటు కూడా మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వకుండా మాదిగలను కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేసినారు. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి మాదిగ సామాజిక వర్గం నుంచి రెండు సార్లు పోటీ చేసిన, తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థి ఉద్యమ జే.ఏ.సి.చైర్మన్, మాజీ యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ డా. పిడమర్తి.రవి, ఖమ్మం వేదికగా శ్రీ రాహుల్ గాంధీ సమక్షంలో, శ్రీ పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. సామాజిక న్యాయం అన్న కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు యస్.సి.రిజర్వేడ్ స్థానలలో మాదిగలకు ఒక్కరికి కూడా సీటు ఇవ్వకుండా ఒకే సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చి, మాదిగలకు కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన అన్యాయం చేసిందని, మాదిగలను ఓటు వేసే యంత్రాలుగా మాత్రమే కాంగ్రెస్ పార్టీ చూసిందని తెలిపినారు. అన్యాయం జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మాదిగలకు మందు వరుసలో నామినేటేడ్ పదవులు ఇప్పటి వరకు ఇవ్వక పోవడం చాలా అన్యాయం అని ఒకింత కళ్ళు చెమర్చినారు. సామాజిక న్యాయంగురించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ, అన్యాయం జరిగిన ఖమ్మం జిల్లా మాదిగలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని ఖమ్మం జిల్లా మంత్రివర్యులను మరియు ముఖ్యమంత్రి గారిని ఈ సందర్భంగా కోరినారులి

## మోది చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన బీబీ పాటిల్




**జహీరాబాద్, సెప్టెంబర్ 1(మన వార్త ప్రతినిధి):** ప్రధాన మంత్రి నరేంద్ర మోది చిత్ర పటానికి మాజీ ఎంపి బీబీ పాటిల్, బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి నౌబాద్ జగన్నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా మాజీ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సీసీఈఏ 12 కొత్త పారిశ్రామిక స్మార్ట్ సిటీలలో తెలంగాణలోని జహీరాబాద్ లో 2,361 కోట్ల రూపాయలతో కొత్త పారిశ్రామిక నగరంగా ప్రకటించి ఇక్కడి నిరుద్యోగ యువతకు, వ్యాపారస్తుల అభివృద్ధికి తోడ్పాటును అందించారని అన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీ తో లక్ష 74 వేల మంది ఉపాధికి, దాదాపు పదివేల కోట్ల పెట్టుబడులు వస్తాయని, జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం జరుగుతుందని అన్నారు. 12500 ఎకరాలు విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు స్మార్ట్ సిటీని విస్తరించనుందని, మొదటి దశలో 3245 ఎకరాల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. జహీరాబాద్ ను ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ గా ప్రకటించినందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ లకు ఎంపి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు విజేందర్ రెడ్డి, అనిత పాటిల్, నాయకులు విజయ్ మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, రాములు, అరుణ కౌలాస్, ప్రవీణ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, విశ్వనాథ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లలోకి చేరిన వరద నీరు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 16 వ వార్డు ఎస్టీ కాలనీ లో మురికి కాలువల నిర్మాణాలు లేకపోవడంతో వర్షపు నీరు ఇండ్లలోకి చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇళ్లలోకి విషపురుగులు, పాములు వంటివి రావడంతో భయభ్రాంతులకు గురవుతున్నామని, జ్వరాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నాము. గతంలో ఇట్టి సమస్యను పరిష్కరించాలని మార్లు స్థానిక కౌన్సిలర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేద ఆవేదన వ్యక్తం చేశారు. మురికీ కాలువలు నిర్మాణాలు చేపట్టి సమస్య పరిష్కారం చేయాలని కోరారు.

# భారీ వర్షాల నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**– అత్యవసరం అయితేనే బయటకు రావాలి. సీపీ సుధీర్ బాబు ఐపిఎస్...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్ 2, (మనవార్త)**

భారీ వర్షాలు, వరదల నేపద్యంలో చేపట్టిన సహాయ పునరావాస కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్.పీ లతో నేడు రాష్ట్ర సచివాలయం నుండి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ డా. జితేందర్ లతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్, సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి ఐపిఎస్ కలిసి నెరెడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. తదనంతరం రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రజలు, వాహన దారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, తీసుకోవలసిన నష్టనివారణ చర్యలు, చేపట్టవలసిన సహాయ పునరావాస కార్యక్రమాల ఏర్పాట్లు, మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కమిషనర్ సుధీర్ బాబు రాచకొండ జోనల్ డీసీపీలు, ఏసిపిలు మరియు ఇతర అధికారులకు పలు సూచనలు చేశారు. రాచకొండ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సామాన్య ప్రజలు, వాహన దారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసం అవసరమైన సంరక్షణా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన చోట్ల ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, రోడ్ల మీద తెరిచి ఉంచిన మ్యాన్ హెూల్స్ పక్కన సూచిక బోర్డులు పెట్టాలని సూచించారు. వర్షం పడే సమయంలో, అవసరం అయితేనే ప్రజలు రోడ్ల మీదకు రావాలని, వీలైనంత వరకు, కార్ల వంటి వాహనాల ఉపయోగానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పలు కాలనీలు జలమయం..



**–జమ్మికుంట హౌసింగ్ బోర్డు కాలనికి ముప్పు...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):**

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు హుజురాబాద్ నియోజకవర్గం తడిసిముద్దయింది. మరోవైపు హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట,వీణవంక,ఇల్లంతకుంట మండలాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జమ్మికుంట పట్టణంలోని ఆరవ వార్డులో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు, ఎస్సి కాలని,కొత్తపల్లి కాలనిలలోని ఇండ్లలోకి వరద నీరు చేరి కాలని వాసులు ఇబ్బందులు పడుతున్నారు. వరదనీటిని మళ్లించడానికి మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. మరో రెండు రోజులు ఇదే వర్షం ఉంటుందని వాతావరణశాఖ అధికారులు చెప్పడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రజలు బిక్కుబిక్కుమంటుకుంటూ గడుపుతున్నారు. వరద పరిస్థితిపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**–తాసిల్దార్ రమేష్ బాబు...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వర్షపాతం ఎక్కువగా నమోదు కావడం తో జమ్మికుంట మండల గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు,కార్మికులు, యువకులు బావుల వద్దకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని జమ్మికుంట తహసిల్దార్ రవేష్ బాబు కోరారు. జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలో మానేరు పరివాహక ప్రాంతం ఉన్నందువలన వరద నీరు ఎక్కువగా వస్తుందని సూచించారు. ఈ వర్షాలు ఇంకా మూడు రోజులు వుంటాయని వాతావరణ శాఖ తెలిపిందని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతంలో రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల కాపరులు, గొర్ల కాపరులు నీటిమట్టన్ని అవగాహన చేసుకుని వారు ఆయా ప్రాంతాల్లో సంచరించాలని, మత్స్యకారులు చెరువులో చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా కరెంటు స్తంభాల వద్ద కూడా వాహనాలు నిలుపరాదని, స్తంభాలను తాకరాదని తెలిపారు. పాత గృహాలు, గుణ పెంకుటిల్లు వర్షాలకు నాని కూలిపోయే ప్రమాదాలు వున్నాయని, వర్షాలు కురిసే సమయంలో అలాంటి గృహాలలో ప్రజలు ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉండాలని కోరారు. భారీ వర్షములకు మనుషులు, జంతువులు, రోడ్లు ,చెరువులు, వాగులు వంకలు మరి యే ఇతర నష్టములు జరిగినను శ కలెక్టర్ కార్యాలయం, కరీంనగర్ నందు కంట్రోల్ రూమ్ కు వాట్సాప్, ఫోన్ ద్వార కానీ, నా మొబైల్ (9959025958) కి కానీ సమాచారము ఇవ్వలని తెలిపారు.

# అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దు..



**– పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి..**

**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):**

బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దని కాంగ్రెస్ నేత పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించిన ఏం చేయలేకపోయింది. ధనార్జనే ధ్యేయంగా కల్వకుంట్ల కుటుంబం గడిపింది. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అక్రమాలు అన్ని ఒక్కొకటి బయటపడుతున్నాయనీ, అధికార దాహంతో ఒక మహిళ 150 రోజులు జైల్ లో ఉ ఒడాల్సి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జీర్ణించుకోకుండ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. రైతులకు రుణమాఫీ చేస్తమని చెప్పి చేసి చూపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. మొదటి విడతగా లక్ష వరకు,రెండవ విడతగా లక్షా యాభై వేలు,మూడవ విడతగా వారీగా 2 లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీచేసింది. ఆధార్ తప్పిదాలు,రుణం తీసుకునే క్రమంలో పేరు తప్పిదాల వల్ల రుణమాఫీ కాని వారికి నేరుగా వ్యవసాయ శాఖ అధికారులు తమ గ్రామాలకు వచ్చి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. సమస్య పరిష్కారం దిశగా వ్యవసాయ అధికారులు కృషి చేస్తున్నారన్నారు. 2 లక్షలు,2 లక్షల పైబడిన వారికి త్వరలోనే రుణమాఫీ,రుణమాఫీ విషయంలో బిఆర్ఎస్ పార్టీకి సరైన అవగాహన లేదు. కావాలని బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఖరీఫ్ సీజన్లో సన్నాలకు 500 బోనస్ ఇచ్చే ప్రయత్నం చేస్తుంది. 9 సంవత్సరాల నుండి గ్రామాల్లో రేషన్ కార్డులు ఏందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారు. వారు కూడా బ్యాంక్ వెళ్ళి సంప్రదిస్తే వారికి కూడా రుణం మాఫీ అవుతుందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రుణమాఫీ ఆలస్యం అయ్యింది తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తీర్చే భాధ్యత మాది. ప్రభుత్వ భూములను కాపాడాలని,అన్యాక్రాంతం అయినా భూములను తిరిగి తీసుకువచ్చి ప్రకృతిని కాపాడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి,రమేష్, రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందు యెర్రకుంట, పెద్దచెరువు ఏరియాలను సందర్శించిన పోలీసు అధికారులు





**మహబూబ్ నగర్ ,సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):** వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. భారీ వర్షాల కారణంగా చెరువులు వాగులు చాలామటుకు నిందుకొని రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి, వరదల వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బంది వున్న ప్రదేశాలు జడ్చర్ల పరిది నందు నసుర్లాబాద్, అల్వాన్పల్లి, తంగిళ్లపల్లి, దేవరకద్ర నందు బండ్రవల్లి వాగు, కోయిల్సగర్ మరియు మహబూబ్ నగర్ టౌన్ నందు యెర్రకుంట, పెద్దచెరువు ఏరియాలను సందర్శించి సంబంధిత పోలీసు అధికారులకు ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తక్షన చెర్యలు చెప్పట్టలని ఆదేశాల జారీ చేశారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలు కూడా వరద నీటి ఉ ధృతిని అంచనా వేయకుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో %ఋా% వెంకటేశ్వర్లు, %ఋా% రమణా రెడ్డి, 1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి, బుత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ పాల్గొన్నారు.



# మున్సిపల్ సిబ్బంది కుటుంబాన్ని పరామర్శ



**జమ్మికుంట, సెప్టెంబర్ 01( మన వార్త ప్రతినిధి):**

ఇటీవల అనారోగ్య తో మరణించిన మున్సిపల్ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ మారపెల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య తో మరణించగా మృతుని కుటుంబాన్ని మున్సిపల్ కమీషనర్ ఎం డీ అయాజ్ తో కలిసి ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు గ మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులను అన్ని విదాల ఆధుకుంటామని తమకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని తన సహాయ సహకారాలు ఎప్పుడూ కుటుంబ సభ్యులకు ఉంటాయని అధైర్య పడొద్దని, జమ్మికుంట మున్సిపాలిటీ అనేది ఒక కుటుంబం అని ఎవరికి ఏ సమస్య వచ్చినా అధికారులని కాని, తనని కాని సంప్రదించాలని అన్ని రకాలుగా ఆధుకుంటామని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గజ్వేల్ సెప్టెంబర్ 1 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ మండలం ఆహ్మదిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 – 1989 సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఓ బ్యాంకెట్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పాఠాలు బోధించిన ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అలాగే పూర్వ విద్యార్థులు చిన్ననాటి మధుర స్మృతులు నెమరు వేసుకుంటూ సంతోషంగా గడిపారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ అంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 35 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ వీర ప్రతాప్ గౌడ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మంగ శంకర్ గౌడ్, వెంకట్ గౌడ్, మల్లేశం, రిటైర్డ్ పిఈటీ సలామాన్, పూర్వ విద్యార్థులు అత్తెల్లి రవీందర్, కరుణాకర్ రెడ్డి, పొన్నాల రవీందర్ రెడ్డి ,మద్ది అంజిరెడ్డి, ఎస్ ముత్యం రెడ్డి, ఎన్. రవికుమార్, వి. శ్రీనివాస్, ఎస్. మధు, ఎన్. వెంకటేశం, రాజేశ్వర్, జె. శ్రీనివాస్, సంధ్యారాణి ,ఎన్. జ్యోతి, పద్మ, నాగమణి ,సుధారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా కుకునూరు పల్లి సెయింట్ ఆన్స్ స్కూల్ కరస్పాండెంట్ చంటి వ్యవహరించారు.